పత్రికాప్రకటన కాకినాడ జూన్ 26, 2019.

నిబంధనలు మేర బదిలీలు జరగాలి

ఏజెన్సీ ప్రాంతంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలి.

- - జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలుపై ఉన్న నిషేదాన్ని సడలించునందున జిల్లాలోని వివిధ శాఖల అధికారులు నిబంధనల మేర బదిలీలను చేపట్టాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సూచించారు. బుధవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని, నిబంధనల మేర ఒకే ప్రదేశంలో 5 సంవత్సరాలు పూర్తి చేసినవారు, బదిలీలను కోరినవారు మరియు పరిపాలన అంశాలపై బదిలీలను చేపట్టాలని కలక్టర్ సూచించారు. ఈ బదిలీలలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, ముఖ్యంగా రెవెన్యూ, పంచాయితీ రాజ్, వైద్య, ఆరోగ్యశాఖల్లో ఖాళీలను బదిలీ ద్వారా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో గ్రామ వాలంటీర్ల నియామకలపై సంబంధిత సబ్ -కలక్టర్లు, ఆర్‌డిఓలు ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పిఓలు నిషాంత్ కుమార్, అభిషక్త్ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, జెసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎమ్.వి.గోవిందరాజులు, ఆర్‌డిఓ లు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)